## కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం



నాగర్‌గూడలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

**షాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండలంలోని నాగర్‌గూడ గ్రామంలో శ్రీనివాస్ కాలనీలో ఇండ్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్ కంచె లేక పోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు ఆడుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళు_్తన్నారు. దీంతో చిన్నారులకు విద్యుత్ షాక్ తగిలిన సంఘటనలు ఉన్నాయి. విద్యుత్ శాఖ అధికారులు స ్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఘనంగా కార్తీక పౌర్ణమి ముగింపు వేడుకలు

**కొందుర్గు, నవంబర్ 24, (ప్రభాతవార్త) :** కార్తీక పౌర్ణమి ముగింపు వేడుకలను కొందుర్గులో ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి కొందుర్గులోని శ్రీ ఉమమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకంగా అకండ భజన చేశారు. గురువారం ఉదయం భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు సంస్కృతిక కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్లి ప్రతి దేవాలయంలో పూజారి రాజేశ్వరి స్వామి అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం పంచలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు.



పూజలు చేస్తున్న భక్తులు...

# రైతు సమస్యలపై చర్యలు తీసుకోవాలి

**- రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు**



చేవెళ్లలో రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 24, (ప్రభాతవార్త) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రెవెన్యూ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు మండల రెవెన్యూ కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ గత 8 సంవత్సరాల కాలంలో రైతులకు ప్రత్యేకంగా చేసింది ఏం లేదని పలువురు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక రాయితీలు ఇస్తుందని పదే పదే ప్రకటనలు చేస్తున్నారే తప్ప అవీ సామాన్య, పేద, మధ్య తరగతి రైతులకు అందడం లేదని, రైతు బంధు వంటి పథకాలు కేవలం బడా రైతులకే మేలు చేకూర్చుతుందని పలువురు కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇంత వరకు రుణ మాఫీ చేయకపోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఘాటుగా టీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలోనే రైతులకు అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పలువురు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కొత్తగా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల అనేక మంది రైతుల భూములు తారుమారు అవుతున్నాయని అన్నారు. ధరణి వల్ల రెవెన్యూ శాఖలో అవినీతి అక్రమాలు భారీ స్థాయిలో జరుగుతున్నాయని, ఈ విషయంలో తక్షణ నివారణ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని కాంగ్రెస్ నాయకులు ఘాటైన విమర్శలు చేశారు. రైతు సమస్యలపై ఆయా మండలాలు, నియోజకవర్గాల వారిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ నాయకులపై రైతుల సమస్యలతో కూడిన నివేదిక వినతి పత్రాలను రెవెన్యూ అధికారులకు అందజేశారు. షాద్‌నగర్, చేవేళ్ల, మొయినబాద్, షాబాద్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆయా మండలాలల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి**



వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారిని గీతారెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, నవంబర్ 24, (ప్రభాతవార్త) :** ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిని గీతారెడ్డి అన్నారు. గురువారం జిల్లా వ్యవసాయాధికారిని గీతారెడ్డి స్థానిక మండల వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్‌తో కలిసి ఫరూఖనగర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిని గీతారెడ్డి మాట్లాడుతూ... రైతులు ధాన్యంలో 17 శాతం కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, అందుకు కావాల్సి న కల్లాలను సిద్ద ం చేశామని అన్నారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్‌ను తీసుకురావాలని, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్‌ను అనుసంధానం చేసి ఉంటే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి తేజకుమార్, జి.ప్రణీత, నిఖిల్ రెడ్డి, పీపీసీ ఇంఛార్జీ హరికృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బేడ్ రూంలు అందించడానికి

# చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి**

**- కలెక్టర్లు, అధికారులతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం**

**-విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్**



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నిఖిల,అధికారులు



సమీక్ష సమావేశానికి హాజరైన అధికారులు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను జనవరి 15 నాటికి లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు,గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుండి ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్,రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమదేశం నిర్వహించి రెండు పడక గదుల గృహ నిర్మాణం పురోగతి,పోడు భూములు,తెలంగాణ క్రీడా ప్రాంగణాలు,బృహత్ ప్రకృతి వనాలు,తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా వందశాతం సబ్సిడితో పంపిణీ చేసేందుకు సిఎం కెసిఆర్ ప్రాజెక్టును రూపొందించారని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్‌లు వారి పరిధిలో నిర్మాణం పూర్తయిన,తుది దశలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ మాట్లాడుతూ...డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ,తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణం,మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై జిల్లాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని తేది నిర్ణయించుకొని పంపిణీకి సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ.. జిల్లాలో 3800 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైనవని,1026 డబుల్ బెడ్ రూమ్ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని,మరో 1251 ఇండ్ల పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని వీటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిరోజు పనులను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ స్థానిక ప్రతినిధులు సహకారంతో పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.జిఓ 58,89,క్రింద 869 దరఖాస్తులు రాగా స్క్రుటినీ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.పెండింగ్‌లో ఉన్న ధరణీ కేసుల పరిష్కారం వారం రోజులలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్,ఆర్డివో విజయకుమారి,డిఆర్‌డిఓ కృష్ణన్,గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి,జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి,వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 23, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు రెడు పడకల ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి చేససి లబ్ధిదారులకు అప్పగించేందుకు యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి సునీల్ శర్మతో కలిసి జిల్లాల కలెక్టర్లు, రోడ్లు భవనాల శాఖ అధికారులతో రెండు పడకల ఇళ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఉచితంగా ఇచ్చేందుకు బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 2.91లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు రూ.18వేల కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామాలలో ఇప్పటికే 1.29 లక్షల ప్రారంభించిన ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 62 వేల ఇళ్లు పూర్తి అయ్యాయని వాటికి మౌళిక సదుపాయాలు అయిన రోడ్డు, విద్యుత్, మంచినీరు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు పూర్తి చేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాల్సి న బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందన్నారు. 2023 జనవరి 15వ తేది లోపల ఏమైనా చిన్న చిన్న పనులు ఉంటే పూర్తి చేయించి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులను ఎంపిక చేసి అప్పగించే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 4,225, పట్టణ ప్రాంతంలో 2,452 మొత్తం కలిపి 6,677 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకోగా 2,741 ఇళ్లకు టెండర్ పూర్తి అయ్యిందని వాటిలో 2,341 ఇళ్ల నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, మిగిలిన వివిధ నిర్మాణ దశల్లో నిర్మాణ దశల్లో ఉన్నాయని, వాటిని సకాలంలో పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు జిల్లాలో 867 లక్ష్యంగా పెట్టుకోగా 326 ఏర్పాటు పూర్తి అయ్యాయని, బృహత్ ప్రకృతి వనాలు 105 లక్ష్యంగా పెట్టుకోగా 44 పూర్తి అయ్యాయన్నారు. పోడు భూములకు సంబంధించి జిల్లాలోని 6 గ్రామ పంచాయితీల నుంచి 1086 ధరఖాస్తులు వచ్చాయని వాటి సర్వే ఇప్పటికే పూర్తి చేసి గ్రామ సభలు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. సబ్ కమిటీ, జిల్లా స్థాయి కమిటీలో పరిశీలించి గడువు లోపలే ప్రభుత్వానికి పంపిస్తామని తెలియజేశారు. జీఓ 58, 59 అనుసరించి జిల్లాలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఇళ్ల పట్టాలు, భూమి పట్టాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, రెవెన్యూ అధికారి హరిప్రియ, ఈఈపీఆర్ సురేష్, ఆర్ అండ్ బి ఈఈ శ్రావణ్‌ప్రకాష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, పీడీడీఆర్‌డీఓ ప్రభాకర్, డీపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓలు వెంకటాచారి, చంద్రకళ, రాజేశ్వరి, వేణుగోపాల్, సూరజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూ టర్న్‌ను మూసివేడయంతో ప్రజలకు తప్పని ఇబ్బందులు



ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**మేడ్చల్ నవంబర్24,ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ.వార్డు మరియు 16వ.వార్డు ఎన్‌జీఓ కాలనీ ప్రజలు క్లాసిక్ దాబా వద్ద ఉన్న యూ టర్న్ మూసివేడయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేడ్చల్ బిజెపి అధ్యక్షుడు కోందం ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు.గురువారం క్లాసిక్ దాబా వద్ద ఉన్న యూటర్న్‌ని తెరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేడ్చల్ బిజెపి అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్లాసిక్ దాబా వద్ద ఉన్న యూ టర్న్ మూసివేడయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు పడుతున్నారని యూ టర్న్ తెరవడంతో చెక్ పోస్ట్,వివేకానంద విగ్రహం వద్ద భారీ ట్రాఫిక్ జాం కాకుండా నియంత్రించవచ్చుని అన్నారు.యూ టర్న్ మూసివేయడంతో ప్రజలు రంగ్‌రూట్‌లో ప్రయాణించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసి క్లాసిక్ దాబా వద్ద ఉన్న యూటర్న్‌ను తెరవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్,వంజరీ ఒగ్గు వినోద్,కురుమ,మైసరి రాజు,వంజరీ,చేర్యు కొమ్ము శ్రీనివాస్ గౌడ్,పెంజర్ల మల్లేష్ యాదవ్,జాకట ప్రేమదాస్,చెట్టి రాజు గౌడ్,డాలర్ నవీన్,బొజ్జ రాఘవరెడ్డి,ఈశ్వర్,బోజ్జ వంశీ రెడ్డి,అర్జున్, పురుషోత్_ం,నర్ససింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ అకాడమీలో అడ్మిషన్స్ కొరకు ఎంపికలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 24, ప్రభాతవార్త**

జిల్లా యువజన,క్రీడల కార్యాలయం మెయిన్ స్టేడియం మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ అకాడమీలో 14సంవత్సరం నుంచి 18సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్న తెలంగాణ రాష్ట్ర స్థానిక బాలబాలికలకు వాలీబాల్ క్రీడలో ప్రవేశాలకు రాష్ట్ర స్థాయిలో క్రీడాకారుల శారీరక,క్రీడా నైపుణ్యాన్ని పరీక్షించి ఎంపిక చేయటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి బి.బలరామరావు తెలిపారు. డిసెంబరు 1వ తేదీన ఉదయం 8గంటలకు మెయిన్ స్టేడియం మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంపికలు జరుగనున్నట్లు ఆయన వివరించారు. పూర్తి వివరాలకు 7780582604ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీకి జాతీయ అవార్డు



కమిషనర్ శ్యాంసుందర్‌ను సన్మానిస్తున్న ఆమనగల్లు మున్సిపాలిటీ పాలకవర్గం

**ఆమనగల్లు, నవంబర్24, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ చేపట్టిన పనులకు జాతీయ అవార్డు లభించింది. స్వచ్ఛ సర్వేక్షన్-2022 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డులు ప్రకటించగా ఆమనగల్లు మున్సిపాలిటీ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. 25వేల నుండి 50వేల మధ్య జనాభా కల్గిన మున్సిపాలిటీలలో ఫాస్టర్ మూవింగ్స్ సిటీ కేటగిరిలో కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఇందులో భాగంగానే ఆమనగల్లు మున్సిపాలిటీ అందించిన సేవలను గుర్తించి అవార్డు ప్రకటించింది. మున్సిపాలిటీగా ఆవిర్భవించిన అనతికాలంలోనే జాతీయ స్థాయిలో అవార్డు కైవసం చేసుకోవడం అభినందనీయమని పలువురులు కొనియాడారు. అవార్డు ఉత్తేజంతో ముందు ముందు ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తామని కమీషనర్ శ్యాంసుందర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**కమిషనర్‌కు సన్మానం :** ఆమనగల్లు మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్‌ను చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, పాలకవర్గం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. స్వచ్ఛ్ స్వరక్ష్-2022 సంవత్సరానికి జాతీయ స్థాయిలో ఆమనగల్లు మున్సిపాలిటీ రెండవ స్థానంలో నిలవడంతో పాలకవర్గం కమీషనర్, సిబ్బందిని అభినందనలతో ముంచెత్తారు. కార్యాలయం ఆవరణలో కమీషనర్ శ్యాంసుందర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అవార్డు సాధనలో కమీషనర్, సిబ్బంది కృషి ఎంతో ఉందని చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు కొనియాడారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చెక్కాల లక్ష్మణ్, తల్లోజు విజయ్‌కృష్ణ, విక్రమ్ రెడ్డి, గోరటి జ్యోతి నర్సింహ్మా, చెన్నకేశవులు, బైకని యాదమ్మ శ్రీశైలంయాదవ్, సోనజయారాంనాయక్, సుజాత రాములు, కృష్ణనాయక్, కోఆప్షన్ మెంబర్స్ మేడిశెట్టి శ్రీధర్, గజ్జె యాదమ్మ, ఫర్వీన్‌హమీద్, సిబ్బంది రామకృష్ణ, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం పట్టివేత

**కేసు నమోదు : ఎస్సై రవిగౌడ్**

**కొడంగల్,నవంబర్ 24ప్రభాతవార్త**

కొడంగల్ మీదుగా కర్నాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాళ్ళ పీడీఎస్ రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని అక్రమార్కులపై కేసు నమోదు చేశారు.సంఘటనకు సంభందించి ఎస్సై రవిగౌడ్ కథనం మేరకు..గురువారం తెల్లవారుజామున కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో వాహనాల తనికీలు చేపడుతున్న సమయంలో తాండూఊర్ నుంచి కర్నాటక రాష్ట్రంలోని గుర్మిట్‌కల్‌కు వెళ్తున్న లారీ జీజే36టీ 9325లో తనిఖీలు చేపట్టగా రేషన్ బియ్యం బస్తాలను గుర్తించడం జరిగిందన్నారు.విచారణ చేపట్టగా లారీలో అక్రమంగా 25 టన్నులు (250 క్వింటాళ్ళు) పీడీఎస్ బియ్యం బస్తాలను పట్టుకొని లారీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లై గణపతిరావుకు పట్టుబడిన బియ్యం బస్తాల లారీని అప్పగించగా పంచనామా నిర్వహించి అధికారి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మజీద్ ఖాన్,లారీ యజమాని ఇల్‌ముద్దీన్‌లతో పాటు బియ్యాం యజమాని రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ఎక్కడైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే ఉపే క్షించేది లేదని చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



పోలీసులకు పట్టుబడిన అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీ

## సురంగల్ రోడ్డు వేస్తారా వెయ్యరా?

**-ఆర్‌ఆండ్‌బి డీఈని కలిసిన కాంగ్రెస్ నాయకులు, సురంగల్ గ్రామస్థులు**

**-కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యమే కారణం**

**-అధికారులు చొరవ చూపాలని గగ్గోలు పెడుతున్న గ్రామాలు**



ఆర్‌ఆండ్‌బి అధికారితో కాంగ్రెస్ నాయకులు, వెంకటాపూర్, శ్రీరామ్‌నగర్, సురంగల్ గ్రామస్థులు, రోడ్డు కోసం ప్రశ్నిస్తున్న దృశ్యం

**మొయినాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** సురంగల్ రోడ్డు వేస్తారా వేయ్యరా అంటు మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు, సుంరగల్, శ్రీరామ్‌నగర్, వెంకటాపూర్ గ్రామస్దులు మొయినాబాద్ మండల ఆర్.ఆండ్.బి సంబంధిత డీఈ ముందు గోడు వెల్లబోసారు. వివరాల్లోకి వెళ్లితే మొయినాబాద్ నుండి సుంగల్, శ్రీరామ్‌నగర్, వెంకటాపూర్ గ్రామాలకు వెళ్లేదారి అద్వానంగా మారింది.గత సంవత్సరం క్రితం చిల్కూర్ నుండి సురంగల్ వరకు బీటి రోడ్డు సాంక్షన్ అయింది. కాని నేటికి కాంట్రక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ప్రారంభించకుండా ఇష్టానుసారంగా కాలయాపన చేస్తున్నారు. ఈ విషయం పై గురువారం ఆయా గ్రామల ప్రజలు కాంగ్రెస్ పార్టీ టీపిసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ మరియు కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు పెద్ద ఎత్తున మండల ఆర్.ఆండ్.బి డిపార్ట్‌మెంట్ డీఈని కలిసి సురంగల్ రోడ్డు వేస్తారా, వెయ్యరా ! అంటు ప్రశ్నించారు, ఎన్నిరోజులంటు వేచిచూడాలని, మొయినాబాద్ నుండి వెంకటాపూర్ దాదాపు 11 కిలోమీటర్ల మేరకు రోడ్డు పూర్తిగా ద్వంసమైంది. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారని ఆటోలు గోతుల్లలో ప్రయాణిస్తుండగా పడిపోయి ప్రయాణీకులకు దెబ్బలు తగిలి ఆసుపత్రి పాలవుతున్నారని, ప్రాణాలు పోయినా పట్టించుకోరా అంటు, ఇంకా ఎన్ని రోజులు నిర్లక్ష్యం చేస్తారని ప్రశ్నించారు. డీఈ కాంట్రక్టర్‌కు ఫోన్ చేసి అందరి ముందు మాట్లాడుతూ ఇంకా సురంగల్ రోడ్డు పని ఎందుకు ప్రారంభించడంలేదని అడగగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా నాకు సోంతపనులతో బిసీగా ఉన్నానని చెప్పాను కదా, నా సోంత పనులు పూర్తి అయిన తరువాత నాకు కుదిరిన్నప్పుడు వస్తానని నిర్లక్ష్యంగా మాట్లాడడం గ్రామస్థులను ఆచర్యానికి గురిచేసింది. సోంతపనులు ఉంటే కాంట్రాక్టు ఎందుకుతీసుకున్నారు. ఇక్కడ ప్రజలు ప్రమదాల భారిన పడి చనిపోతుంటే ఇంత నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. దానికి బదులుగా సబ్‌కాంట్రాక్టర్‌ను వెళ్లి అడుగుమని నిర్లక్ష్య సమాదానం ఇచ్చారు. కాంట్రాక్టర్ సబ్‌కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతోనే రోడ్డుపని కాలయాపన జరుగుతుందని మీరు రోడ్డు వేస్తారా! లేదా మేము చందాలువేసి రోడ్డు వేసుకోవాలా అంటు గ్రామస్దులు అధికారులను ప్రశ్నించారు, అధికారులు, వెంటనే రోడ్డు పని ప్రారంభించకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున ఉద్యమించాల్సి ఉంటుందని కాంగ్రెస్ ఆధ్వర్యంలో డీఈకి వినతిపత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు తమ్మలి మానయ్య, శ్రీరాంనగర్ ఎంపీటీసీ రాంరెడ్డి, మొయినాబాద్ ఎంపీటీసి కెబుల్‌రాజు, మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సురంగల్ కాంగ్రెస్ నాయకులు నిర్దుల మహేందర్ రెడ్డి, యాలాల గౌతమ్ రెడ్డి, శ్రీరామ్‌నగర్ భరత్, వెంకటాపూర్, శ్రీరామ్‌నగర్, సురంగల్ గ్రామస్దులు తధితరులు పాల్గోన్నారు.



అధ్వానంగా మారిన సురంగల్ రోడ్డు దృశ్యం

## మంత్రి మల్లారెడ్డికి టిఆర్ఎస్ నాయకుల సంఘీభావం



మంత్రి మల్లారెడ్డిని కలిసి సంఘీభావం తెలుపుతున్న ఘట్‌కేసర్ మండల టీఆర్ఎస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త:** ఐటీ దాడులతో దిగ్భ్రాంతికిలోనైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని పూర్వపు ఘట్‌కేసర్ మండల టీఆర్ఎస్ నాయకులు గురువారం కలిసి సంఘీ భావం తెలిపారు. మంత్రిని కలిసి సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మంద సంజీవ రెడ్డి, కొర్రెముల గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, పోచారం మున్సిపల్ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, నాయకులు నర్రీ కాశయ్య, లింగం యాదవ్ తదితరులున్నారు.

## పిల్లలకు బ్యాగులు పంపిణీ

**మేడ్చల్ నవంబర్24,ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రం పిల్లలకి సర్పంచ్ మెట్టు నర్మద గోపాల్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ తలారి రాధిక,అనిత,తదితరులు పాల్గొన్నారు.

## ఆకృతి ప్రాజెక్ట్ చేసే కృషి అభినందనీయం

**-ఎంఈఓ వసంత కుమారి**



**మేడ్చల్ నవంబర్24,ప్రభాతవార్త :** పాఠశాలలకు ఆకృతి ప్రాజెక్ట్ చేస్తున్న సేవాలు అభినందనీయమని ఎంఈఓ వసంత కుమారి పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ పరిధిలోని అత్వేల్లిలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆకృతి ప్రాజెక్ట్ ఏర్పాటు చేసిన టాటా ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ మరియు టాటా ప్రాజెక్ట్ గురించి ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓ వసంత కుమారి,ఆకృతి ప్రాజెక్ట్ మేనేజర్ ముంతాజ్ ,ఆకృతి డైరెక్టర్ అమర్,టాటా ప్రాజెక్ట్ మెంబర్స్ ఆర్తి,శ్రీనివాస్,సాయి,ప్రధానోపాధ్యాయులు రామారావు ,ఉపాధ్యాయులు ఆకృతి ప్రాజెక్ట్ లీడ్స్ అఖిల ,శశికల హాజరై ప్రారంభించారు.ఈ టాటా ప్రాజెక్ట్ కంటెంట్ తెలుసుకోవడం కోసం 8 ఉన్నత ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.అనంతరం టాటా కాంటెంట్ విన్న ఉపాధ్యాయులు ఈ కంటెంట్ మాకు చాలా బాగా ఉపయోగపడుతుందని అని చెప్పారు.అనంతరం ఎంఈఓ వసంత కుమారి మాట్లాడుతూ...ఈలాంటి కార్యక్రమాలు ఇంకా రావాలని దీనిలో కాంటెంట్ చాలా బాగుందని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ జ్యోతి,స్వాతి,పవిత్ర,పృథ్వీ,శ్వేత,నేహ, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పరిగి నవంబర్24,ప్రభాతవార్త :** పరిగి పురపాలక సంఘం పరిధిలోని 9వ.వార్డు శాంతినగర్‌కు చెందిన గంగానోళ్ల పద్మమ్మ అనారోగ్యంతో మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం పద్మమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,పట్టణ అధ్యక్షుడు మంగు సంతోష్ నాయకులు రవి కుమార్,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం




బొమ్మరాసిపేట్ ప్రభుత్వ పాఠశాలలో సంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులను అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త**

సంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొమ్మరాసిపేట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు, బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. విద్యార్తులకు క్విజ్, వ్యాస రచన, డ్రాయింగ్, నీతి కథలు, కవితలు, దేశభక్తి గీతాలు, డిబేట్ పలు పోటీలను విద్యార్థులకు సంపర ఫౌండేషన్ వారు నిర్వహించారు. సంపర శేషమ్మ జయంతిని పురస్కరించుకుని సంపర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్ఎన్ఎస్ఆర్ శేఖర్ విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతి వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ఎం.నర్సింగ్‌రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్, ప్రశాంతి, ఉపాధ్యాయులు రాజు, కృష్ణ, ప్రసాదరావు, మహాలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కీజ్‌గూడలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**యాచారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్కీజ్‌గూడలో గురువారం గౌరారం ప్రవీణ్‌రెడ్డి, లింగారెడ్డి ల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి దీక్షాపరులకు స్వయంగా భోజనాలు వడ్డించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అన్నదాతలు లక్ష్మమ్మ కృష్ణారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, లింగారెడ్డి, గుండ్ల వెంకట్‌రెడ్డి, బ్రహ్మచారి, సర్పంచ్ చీర యాదమ్మ, వెంకట్‌రెడ్డి, సుధాకర్, జంగారెడ్డి, చీర శేఖర్, మహేష్, విక్రమ్, సౌండ్ శ్రీను, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్న దృశ్యం

# రైతులను ఇబ్బందులు పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద జరిగిన కాంగ్రెస్ ధర్నాలో పాల్గొన్న టిపిసిసి అధికార సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధర్‌రెడ్డి,పాల్గొన్న మండల, మున్సిపాల్టీల అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.జైపాల్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు



మూడుచింతలపల్లి మండల కార్యాలయం వద్ద ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం



ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగ ధరణి పోర్టల్ వ్యవ్థను తెచ్చి రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద, మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ పార్టీల మండలాల, మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.జైపాల్‌రెడ్డి, బి.నర్సింలుయాదవ్‌ల (కాంగ్రెస్ పార్టీ) ఆధ్వర్యంలో ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ రైతు పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టి తహసీల్దార్ కార్యాలయంల వద్ద రైతు-పోరుబాట ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేస్తామని చెప్పి మరిచిందని ఆయన విమర్శించారు. ఒకే దఫాలో రుణాలను మాఫీ చేసి రుణాలను పూర్తిగ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆంధోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంసిపల్లి మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, వై.నాగేశ్వర్‌గౌడ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు గడ్డం రమేశ్, ఎస్.ఆనంద్, జి.రాజయ్య, యు.వెంకటేశ, వై.బిక్షపతి, బండి రాంరెడ్డి, మురళిగౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఇర్రి రవీందర్‌రెడ్డి, జి.భస్వారెడ్డి,బి.జగన్నాదం, నర్సింలు, బి.వెంకటేశ, జె.నర్సింలు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో

**ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** రైతులకు నష్టం చేస్తున్న ధరణి ఫోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన రైతుపోరుబాటలో భాగంగా గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఘట్‌కేసర్ మండల, మున్సిపల్, పోచారం మున్సిపల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇక్కడ బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈధర్నాలో మహేశ్ పాల్గొని మాట్లాడుతూ.. పోడు, అసైన్డ్ భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. వరి ధాన్యాన్ని సకాలంలో సేకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి రద్దు, భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి గ్రామసభలో పరిష్కారం, అటవీ భూముల హక్కు, అసైన్డ్‌భూముల చట్టసవరణ, కౌలురైతుకు రాయితీలు, భూమి టైటిల్ గ్యారంటీ చట్టం తేవాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు తహశీల్దార్ విజయలక్ష్మికి అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిటిసిలు గట్టగళ్ల రవి, పులకంటి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ బద్దం గోపాలరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సగ్గు అనిత, పోచారం అధ్యక్షురాలు ఎర్ర మాధవి, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, పోచారం అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి కవాడి మాధవరెడ్డి, మాజీ ఉపసర్పంచులు చిల్మూరి మచ్చేంధర్‌రెడ్డి, వేముల సత్తయ్యగౌడ్, కర్రె అశోక్, ఎస్‌టీ సెల్ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, మండల బిసి సెల్ అధ్యక్షులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానవత్ శివాజీనాయక్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కట్యూరి నర్సింగ్‌రావు, సగ్గు శ్రీనివాస్, బొక్క సత్తిరెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, సామల అమర్, వేముల రాజుగౌడ్, గంగి శంకర్, మధు, ఓంప్రకాష్, నవీన్, రమేశ్‌నాయక్, బద్రి, శ్రావణ్ నాయక్, సల్మాన్, బాబు, యూసఫ్, కార్తీక్, అశ్రఫ్, రాకేశ్, ప్రవీణ్, సహదేవ్‌గౌడ్, రమేశ్, రాజు తదితరులు నాల్గొన్నారు.

# జనవరి 15నాటికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందజేయాలి

**-మంత్రి ప్రశాంత్‌రెడ్డి, సిఎస్ సోమేశ్‌కుమార్**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీశ్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి,అభిషేక్ ఆగస్త్య, జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 24, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేసి వారికి వచ్చె జనవరి 15వ తేదీ నాటికి అందించటానికి తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నగరం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, హౌజింగ్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మలతో కలిసి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు. అయితే మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పురోగతి, లబ్దిదారుల ఎంపిక విషయంపై వారు సమీక్షించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ హరీశ్ వారికి వివరిస్తూ జిల్లా వ్యాప్తంగ 2,350 డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు కాగ 881ఇండ్లకు టెండర్లు పూర్తి అయినట్లు తెలిపారు. అందులో 803డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తి చేసి అన్ని సౌకర్యాలు కల్పించి అర్హులైన లబ్దిదారులకు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగ ధరణి ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగ ఎక్కడ కూడ ఎలాంటి ఇబ్బందులు లేకుండ సజావుగ కొనసాగుతుందన్నారు. 58జిఓకు సంబంధించి జిల్లా వ్యాప్తంగ 38వేల ధరఖాస్తులు రాగ వాటిని పరిశీలిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి పూర్తి ప్రక్రియను డిసెంబరు 5వ తేదీ వరకు పూర్తి చేస్తామని, జిల్లా అధికారులు పనిచేస్తున్నారన్నారు. 59జిఓకు సంబంధించి జిల్లాలో 28,280ధరఖాస్తులు వచ్చినట్లు, అందుకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించటం జరుగుతుందని, డిసెంబరు 10వ తేదీ వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వానికి వివరాలను సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ తరువాత జిల్లా కలెక్టర్ జిల్లా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రెండుపడకల ఇండ్ల నిర్మాణం పురోగతిపై నివేధిక సమర్పించాలని, టెండర్లు పూర్తి జరిగి పనుల నిర్మాణ పరిస్థితిల వివరాలు తెలియజేయాలని ఇండ్లమంజూరు,నిర్మాణాలు, లబ్దిదారుల ఎంపికకు సంబంధించి నివేధికను అధికారులు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్‌పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణక్రీడా ప్రాంగణాలు, పలు విషయాలపై సిఎస్ సోమేశ్‌కుమార్‌కు జిల్లా కలెక్టర్ హరీశ్ వివరించారు. దీనిలో జిల్లాకు చెందిన పలువురు అధికారులు కూడ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**-ఎంఈఓ రాంరెడ్డి**



విద్యా బోధనను పరిశీస్తున్న ఎంఈఓ

**కొడంగల్,నవంబర్ 24ప్రభాతవార్త**

విద్యార్థులకు సులువుగా అర్ధమైయ్యే తీరులో ఉపాధ్యాయులు విద్యా బోధన చేపడుతు లక్ష్య సాధనకు కృషి చేయాలని మండల విద్యాధికారి కల్వకోటి రాంరెడ్డి అన్నారు.గురువారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐనాన్‌పల్లి ఎంపీపీఎస్ పాఠశాల,బూల్కాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల,కొడంగల్ పట్టణంలోని ఎంపీపీఎస్ బాలుర పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యా బోధనపై ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు.1 నుంచి 5వ తరగతి విద్యార్థులు తెలుగు, ఆంగ్లం, గణితంలో అన్ని లక్ష్యాలు సాధించే దిశలో బోధన కొనసాగించాలన్నారు.ఇందుకుగాను భోధనోపకరణలు ఉపయోగిస్తు ఎఫ్ఎస్ఎన్ పద్దతిలో బోధన సాగించాలన్నారు.అలాఏ సీ గ్రూప్లోనున్న విద్యార్థులను వెంటనే పై గ్రూప్లోకి తీసుకువచ్చేందుకు తమవంతు కృసి చేయాలన్నారు.అలాగే మిగితా వారిని ఇంకా మెరుగు పరిచి సాధారణ బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఉన్నారు.

### విద్యార్థుల విద్యాభివృద్ధికి శిక్షణ ఫౌండేషన్ చేయూత

**బొంరాస్‌పేట్,నవంబర్ 24ప్రభాతవార్త**

విద్యార్థుల విద్యాభివృద్ధికి శిక్షణ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ(ఎన్జీఓ) చేయూత అందించడం హర్షణీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్ అన్నారు.గురువారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బాపల్లితండా ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు శిక్షణ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ వారు వర్క్ బుక్‌లను అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతు తెలుగు, ఆంగ్లం,గణితం వర్క్ బుక్స్ ఎఫ్ఎల్ఎన్ అధారిత పుస్తకాలను అందిస్తు వారి విద్యాభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు.విద్యార్థులకు బహుళ తరగతి బోధనకు ఏకోపాధ్యాయ పాఠశాలల విద్యార్థులందరికి ముఖ్యంగా సీగ్రేడ్ విద్యార్థులకు రావల్సిన కనీస అభ్యసన సామర్థ్యాలు తరగతి వారిగా సబ్జెక్టుల వారిగా అన్ని సామర్థ్యాల కోసం ఉపయోగపడుతాయన్నారు. అనంతరం విద్యార్థులకు 50 నుంచి 60 వరకు బుక్స్‌ను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి నవంబర్24,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామానికి చెందిన శీలం బాలయ్య ఇటీవల మరణించడంతో విషయాన్ని సర్పంచ్ హైమావతి రామస్వామి ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కుటుంబానికి ప్రగఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయంగా 5వేల రూపాయలను మృతుడి భార్య పెంటమ్మకి అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రామస్వామి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మ్యాక భరత్ రెడ్డి,భయ్యా ఇస్తారి రవి, యాదయ్య,రాఘవేందర్, చంద్రమౌళి,నరేష్,రామస్వామి, మల్లేష్, సాయిలు, చంద్రయ్య,నరసింహ,నరేష్,శంకరయ్య,పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి సర్వే

**- గత వర్షాకాలంలో ఊరి ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

**షాద్‌నగర్, నవంబర్ 24, (ప్రభాతవార్త) :** ప్రతి ఏటా వర్షాకాలం వచ్చిందంటే ఆ ఊరికి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు అధికంగా పడితే వాగు ఉధృతంగా ప్రవహించి రహదారి పూర్తిగా స్తంభించేది. దీంతో వాగు ప్రవహించిన ప్రతి సారి అయ్యవారిపల్లికి వెళ్లాలంటే చుట్టు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీంతో గత వర్షాకాలం సమయంలో వాగు ప్రవహిస్తున్న తీరును ఎమ్మెల్యే పరిశీలించడానికి వెళ్లిన సమయంలో గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్ గ్రామస్థులు గ్రామపెద్దలతో కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలోనే బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి సర్వేయర్ గురువారం సర్వే పనులను ప్రారంభించారు. బ్రిడ్జి నిర్మాణానికి కావల్సిన కొలతలను తీసుకొని పరిశీలించి పూర్తిగా నిర్మాణానికి అయ్యే ఖర్చులపై ఓ నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించడానికి సిద్ధం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అయ్యవారిపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చీర్యాల లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న మాజీ కలెక్టర్



చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామి చిత్ర పటాన్ని మాజీ కలెక్టర్‌కి అందిస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

**కీసర,నవంబరు24, ప్రభాతవార్త:** చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహ్మస్వామిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ కలెక్టర్ ఎంవిరెడ్డి గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు,తీర్ధ ప్రసాదాలు,స్వామివారి చిత్ర పటాన్ని అందించి ఘనంగా ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాగొప్పది

**కీసర,నవంబరు24,ప్రభాతవార్త:** రక్తదానం మహ గొప్పదని గీతాంజలి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని చీర్యాల గ్రామంలోని గీతాంజలి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగము తలసేమియా సెల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంను నిర్వహించారు.ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరం తలసేమియా వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.రక్తదానం శిబిరంలో మొత్తం 180 యూనిట్ల రక్తంను ఇచ్చారన్నారు.ప్రతి ఒక్క విద్యార్ధి రక్తదానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్,డీన్ స్టూడెంట్ ఆఫైర్స్ సోమశేఖర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓదయ్య,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ షహనాజ్, శివ, పద్మప్రియ,సావిత్రి,రాధ,వైభవి,నరేష్‌బాబు,వరుణ్,విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధానానికి విరాళం...



విరాళం అందజేస్తున్న జెర్కోని రాజు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 24, (ప్రభాతవార్త) :** ఇబ్రహీంపట్నంలోని అయ్యప్ప స్వామి సన్నిదానం పై కప్పు నిర్మాణానికి గురువారం రూ.51వేల విరాళం భక్తుడు జెర్కోని రాజు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ... సన్నిధానం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని, సన్నిధానం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సన్నిదాన గురుస్వామి కంచకట్ల భాస్కర్‌స్వామి, బండి మహేష్, కాసోజు విష్ణుచారి, మహేష్, దయచారి, చారి, వీరేష్, కరుణాకర్, విజయ్, శివ, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు



ఇడబ్ల్యుఎస్‌కాలనీలో కరెంట్ స్తంభాలను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, ఏఇ సతీష్‌కుమార్

**ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** విద్యుత్ స్తంభాలు ఇళ్లకు ఆనుకొని ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని ఇడబ్ల్యుఎస్‌కాలనీ, బాలాజీనగర్‌లో గురువారం ఆయన విద్యుత ఏఇ సతీష్‌కుమార్‌తో కలిసి పలు వీధులలో తిరిగి కరెంట్ స్తంభాలు, తీగలను పరిశీలించారు. ఇళ్లకు ఆనుకొని ఉన్న స్తంబాలను, తీగలను తొలగించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు ఎస్.కె.శౌకత్‌మియా, విద్యుత్ లైన్‌మెన్ రవి, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు దంతూరి గోపాల్‌గౌడ్, ఎండి. నజీర్, విరేష్, ప్రణయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న బీరప్ప ప్రైమరీ షీప్ బ్రీడర్స్ సొసైటీ ఎన్నికలు

**యాచారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్కీజుగూడలో గురువారం నిర్వహించిన మల్లన్న బీరప్ప ప్రైమరీ షీప్ బ్రీడర్స్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఏక గ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీని వాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరగగా అధ్యక్షులుగా రెడ్డమోని జం గయ్య, ఉపాధ్యక్షులుగా చీర మహేష్,కార్యదర్శిగా రెడ్డమోని నర్సింహలను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా చీర శేఖర్, అచ్చన శ్రీశైలం,రెడ్డి మోని జంగయ్య, రెడ్డమోని కృష్ణయ్య, గొట్టే అండాలు, రెడ్డమోని కమలమ్మలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## నానక్‌నగర్‌లో బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

**యాచారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

ఎమండలంలోని నానక్‌నగర్‌లో గురువారం ఎంపిపి కొప్పు సుకన్య భాష పిలుపు మేరకు బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఎస్సీ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేస్తూనే ఉన్నాడన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఎస్సీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నల్లోల్ల వెంకటేష్, బూత్ అధ్యక్షులు మంద శేఖర్, తాండ్ర చిన్న తదితరులు పాల్గొన్నారు.

### జంతువులకు ఉపశమనం అందించేలా చర్యలు

**నాగారం నవంబర్24,ప్రభాతవార్త :** డైసన్ తన పెట్ గ్రూమ్ టూల్‌ను దేశంలో విడుదల చేసి,పెంపుడు జంతువుల జుట్టు నిర్వహణ ఇప్పుడు మరింత సరళం చేసింది.పెంపుడు జంతువుల జుట్టు చుట్టూ ఉన్న సవాళ్లకు ఉపశమనాన్ని అందించేలా తయారు చేసిన నూతన విప్లవాత్మక పరికరం పెంపుడు జంతువులను సాకుతున్న వారికి వారి పెంపుడు జంతువులకు వదులుగా ఉన్న జుట్టును బ్రష్ చేసేందుకు తొలగించిన జుట్టను నేరుగా డైసన్ కార్డ్-ఫ్రీ వాక్యూమ్ క్లీనర్‌లలోకి సేకరించుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.పెంపుడు జంతువులను పెంచుకునే వారు డైసన్ పెట్ గ్రూమింగ్ కిట్‌ను మీడియం పొడవాటి బొచ్చు ఉన్న పెంపుడు జంతువులకు గ్రూమింగ్ చేసుకునేందుకు వినియోగించుకోవచ్చుని వెల్లడించింది.




**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hydera bad Dist is dealing with financing business in the course of business **Sri. G.Raju, S/o. Gyara Bikshapathi,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **All that the piece and parcel of the open Plot No.15, admeasuring 200Sq. yards or equivalent to 167.22 Sq.mtrs, in Survey No.7/, Situated at Brundhavan City Colony, Manchal Village, Manchal Revenue Mandal, Ranga Reddy District, under Manchal Gramapanchayath and Bounded as follows:-**NORTH : 30ft Wide Road. SOUTH : Plot No.14. EAST :20ft Wide Road. WEST : Plot No.24. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA**
Advocates
H.No.2-19-79/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad-500 039
**Cell: 9948104019**

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **SRI VALLURI MADHUKAR, S/o Late Valluri Srisailam,** LB NAGAR, Hyderabad intend to purchase the Plot No.101/A, admeasuring 193 sq.yds or 161 sq.mts in Sy.Nos. 193, 194, 196 & 198, situated at Pedda Amberpet Village, Abdullapurmet Revenue Mandal previously Hayathnagar Mandal, Ranga Reddy District and bounded on North: 40 Feet Road, South: Plot No.100/A, East: Neighbours Land and West: Plot No.101 from Likky Laxma Reddy, S/o L.Malla Reddy for consideration and also paid part sale consideration to him. If any person or persons having any concern, claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in his favour or his nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained.
Hence, this public notice.

**Sd/- NARAPAKA SURENDER**
**Advocate,**
#6-4, Plot No.9/A, 9/B, Near
Bhavana Bank, L.B.Nagar,
Hyderabad – 500 074.
**Phone: 9963902899, 8639963169**

